
చీరలు కట్టి డాన్సు చేయించు. నిన్ను మెచ్చుకుంటారు. ఇప్పుడీ సమస్యలన్నిటి గురించి నువ్వు పౌరుడుగా బాధ్యతగల కళాకారుడుగా చర్చించి నీ అభిప్రాయాలు చెప్పాలనుకో. బుర్రకెంత శ్రమ. ఎంత అవస్థ, పైగా రిస్కీయ్. ఎందుకూ జనాని కలవాటైన కథలే సెన్సారు పక్షంగా ఉండేకథలేతీసుకో. ఆ బాపతు మాటలే పాటలే -, వీలైతే అవే- రాసుకో.

ఇంతకీ ఇందులో అసలు కిటుకుచెప్పనా. సెన్సారువాళ్ళ సాహిత్యం మీద. మిగతా క్లాసురకం లలితకళలమీద పడి వాటిని కంట్రోలుచేసి పారేసే ప్రమాదం ఉందన్న భయం పట్టుకుంది గవర్నమెంటుకి. సంగీత సాహిత్యాల పీక నొక్కేస్తే ప్రపంచ రంగంలో మన కసలున్న అబోరుకూడా దక్కదు. సినిమాలో మనం జానపదం తీసుకున్నా ఎవడికీ బెంగలేదు. అందికని ఈ సినిమాని సెన్సారు కత్తెరకెరచేసి-ఏదీ- అదన్నమాట సంగతి. అందికేనోయ్ చెకోవ్ అన్నట్టు కాల్లో ముల్లుగుచ్చుకుంటే కంటో గుచ్చుకోలేదని ఆనందించాలి. ఒక్క పన్ను రాలితే (టాక్సుకాదు) 32 రాలి పడలేదని పొంగిపోవాలి. దటీజ్ లైఫ్. అంతేగాని వాళ్ళనాడిపోసుకుంటే లాభ మేమిటి. కంఠశోష. ఎవరన్నా వింటారా ఏమన్నా నా? □□□









నాలుగూ నలభయి ఆరు. ఇక్కడే ఉండమన్నాడు. నలభయి ఆరు నిమిషాలయిపోయింది నియమితకాలం దాటి. భగవంతం యింకా రాలేదు. వస్తాడా యీరోజు? అసలు ఎప్పుడేనా వస్తాడా?

సిగరెట్ వెలిగించేను. నల్లగా మాడుతూ మండుతూంది వర్జీనియా. ఏడో నంబరు బస్ బాగా బలిసిన ఊరకుక్కలాగ దూరం నుంచి వస్తూంది. స్టాప్‌దగ్గర ఆగి ఒక డజను మందిని పోసింది— సాధారణంగా చెట్టు కనిపిస్తే చేసేపని—మళ్ళీ ముందుకు పోయింది. భగవంతం లేడు ఆ గ్రూప్‌లో.

లెప్పర్‌గేంగ్ ఒకటి పాటలు పాడుతూ రోడ్‌కి అడ్డంగా పోతూంది. చేపలనిపట్టే వలలాగ. కాని లాభంలేదు. "చిల్లర డబ్బుల్లేవు."

తరువాత బస్‌లో వస్తాడా? పదమూడో నంబర్లో అట్నుంచి వస్తాడా?

ఎదురుగా. రూపంపొందిన న్యూమోనియా లాంటి యిల్లు. తడిగా ఊపిరి తిత్తుల్ని డెస్పరేట్‌గా సూర్యరశ్మిలోకి పైకి లాగి ఎండవేద్దామన్న ఊహతో దగ్గుతున్నట్లు. గోడలమీద సక్రియలిస్ట్ తడి మచ్చలు, చారలు. గోడవెనక, గాలిలో నీళ్ళని దులుపుకుంటూ పచ్చగా ఆశాకిరణంలా అరటిచెట్టు. ధైర్యంగా అమాయకంగా. పిచ్చిది.

భగవంతం చెప్పకుండావస్తాడు. ముందు చెప్పినా. ఎట్నుంచి వస్తాడో తెలీదు. ఎట్నుంచి వస్తాడో తెలిసినా, అనుకున్న

షైమ్‌కి రాడు....వచ్చినా అతనితో ఏమిటి మాట్లాడ్డం !

రోడ్ మీద పొట్టిగా, నల్లగా అంతర్ముఖాలతో పీత నడక ఆలోచనలతో ఖైదీల్లాగ, దూరంగా మూగ సముద్రం అర్థం లేని ఘోష పెట్తోంది. సగం కాల్చిపారేసిన పీకలమీద వర్షం పడి, మెత్తగా, ముద్దగా బ్రైల్ రంగులో....


లేంప్‌పోస్ట్‌కి ఆనుకుని కోట్‌పాకెట్ లోంచి పాత ఉత్తరం తీసేను. పదిహేనేళ్ళ క్రితం భగవంతం రాసిన ఉత్తరం. తుప్పు రంగు.... "నీ భయాలూ, అనుమానాలూ నాకు తెలుసు. భరించలేననుకుంటే, ఇక లాభం లేదనుకుంటే, పరుగెత్తుకు రా, వాళ్ళని వదిలేసి. నాయింటిద్వారం ఎప్పుడూ తెరుచుకునే ఉంటుంది...." పాపం ! లోకం మార్పులకి దూరంగా వుండి పాతబడి పోయాడు భగవంతం.

ఈ హోటల్లోకి వెళ్ళి కూర్చుని నిరీక్షిస్తాను. కిటికీలోంచి రోడ్ కనిపిస్తుంది. ఎట్నుంచి వస్తాడో ?

ఈ హోటలు చూడండి. దీన్నిచూస్తే నాకురోత. దీనిమేనేజర్‌నిచూస్తే అసహ్యం. దీనిలోని వెయిటర్స్‌ని చూస్తే భయం, అనుమానం. గాజుపెంకులు రుద్దినట్లుంటుంది మేనేజర్ ముఖం. దాన్నిచూస్తే అసహ్యం. ఇందులోకివచ్చి, వీడు చేయించి పెట్టే చెత్తని మెక్కి మెల్లమెల్లగా కప్పల్ని తిన్న పాముల్లా పైకి పోయే జనాన్ని చూస్తే అసహ్యం.

ఈపుట్టే అసహ్యం అంటే నాకు ఎంతో యిష్టం, ప్రేమ. ఈ అసహ్యం తెరలు తెరలుగా వస్తూంటే మూడోపెగ్ జిన్‌తో వచ్చే నెర్వస్ ఎనర్జీ దేహంలో వ్యాపిస్తున్నట్లుంటుంది. ఇక్కడ యీమూల టేబుల్ దగ్గర కూర్చుంటాను కిటికీలోంచి రోడ్ మీద ట్రాఫిక్ కనిపిస్తుంది. లోపల యీ పురుగులు మాట్లాడే మాటలు వినిపిస్తాయి.


భగవంతంపేరులోనేఉంది సనాతనత్వం. పాతపక్కి. పిలకలు, కిఱ్ఱుచెప్పులు, చెవులకి కుండలాలూ, ఆరవేసిన అంగవస్త్రాలూ వినిపిస్తాయి, కనిపిస్తాయి యీ పేర్లో. నేను అతనికోసం యీ హోటల్లో కూర్చుని నిరీక్షించడం — ఒక పెద్ద పేరడాక్స్.



బోలెడంత కట్నం పోసినా, ప్రతితండ్రీ కన్యాదానమే ఎందుకు చేస్తాడు? అల్లుణ్ణి కొనుక్కున్నామంటే సేల్సు టాక్సు కట్టాలి.








"మనకి యిండిపెండెన్సేమిటి. మనం శుద్ధ వెధవలం. మనకి కేరక్టరొకటా. ఉత్త పకీరుజాతి మనది...."

"మనిషి గుండులా గుంటాడు. ఆసనాలు వేస్తాడు. కాని బ్రహ్మ కాన్‌స్టిపేషన్...."

"నా డెస్టినీలైన్‌లో అన్నీ బ్రేక్స్...."

"నయాపైసా అప్పు పుట్ట...."

"పని చేస్తూ ఆవులింతలు. ఏం ఉద్యోగమో...."

"మా బుజ్జిగాడికి గొంగళిపురుగులు కనిపిస్తే చాలు. చేత్తోనే అలా నలిపే...."

"మిడ్‌ఫీల్డ్‌లో రిఫరీని పట్టుకు తన్నేరుట...."

"చూసుకోలేదుట. గన్ క్లీన్ చేస్తూంటే తూటా గుండెలోంచి...."

"మావాడి ముణుకు ఎందుకు విరిగిందో. ధనాధిపతి దశకూడానూ...."

"పిచ్చెత్తిందట. కత్తిపీటతో పెళ్లాన్ని, పిల్లల్ని నరికి...."

"నా ప్రమోషనెందుకు ఆగిపోయిందో శనిగాడు గాబోలు."

కాఫీతెచ్చాడు వెయిటర్, కాఫీ! ఇది కాఫీకాదు. ఉత్తగోధుమరంగువేడి. అడదామనుకున్న తిట్లు తలచుట్టూ యీగల్లాగ మూగేయి.

"నీపేరేమి టన్నాను. తెగించి. ఏదో మహారహస్యం తెలుసుకోబోతున్నట్లు ముఖంపెట్టి.

"ఉన్నితన్."

ఉన్నితన్. ఉన్నితన్ ! కొబ్బరితోటలు. మెల్లగా బేక్‌వాటర్స్‌లో బరువుగా పోయే పడవలు....వెళ్ళిపోడం.... నల్లటి, వంకల జుత్తుల మెరుపులు, లవంగాలు, ఏలకులు, కొప్రా....సుగంధం !....

"పో." అన్నాను.

"ఆఁ ? అన్నాడు.

"ఇవాళ ఏ దో తేలిపోవాలి. నేనో. అతనో. దీని కర్థంలేదు. లోపలికిపోయి ఆలోచించు. ఈ కాఫీకి ఎంత అర్థం లేదో ఉన్నిథన్ ఉనికికీ అంత అర్థంలేదు. జై ఫటాఫట్."

ఉన్నిథన్ మోకాళ్ళదాకా మడిచిన లుంగీని మళ్ళీ సర్దుకుంటూ, భారత దేశం లోని వింతలూ, విశేషాలూ అన్నీ చూసేశా ననుకున్న తన తెలివితక్కువతనాన్ని మళ యాళంలో తిట్టుకుంటూ వెనక్కి తిరిగి పోయాడు.

....భగవంతంరాలేదు. బస్సుల్లోరాలేదు. రిక్షామీదరాడు. నడవడు....

"ఫిట్లు గాబోలు. రెండు బాల్చీలు పొయ్యండి. నురగలు కక్కేస్తున్నాడు". రోడ్డుమీద మూగినజనం. తమాషా. కాసి ఖర్చులేకుండా చూడొచ్చు. ఏదో మజా, కాలక్షేపం. ఒళ్ళు జలదరిస్తుంది, దేవుడు మేలుచేశాడు కాని, లేకపోతే మనఁమూ అలాగే. అమ్మో! అదో థ్రిల్.

ఉక్క. చమట. పురుగులు.

అప్పుడప్పుడు ఉప్పగా గాలి.

జిడ్డు.

వేడి.

పైని అలసిన సాయంకాలపు ఆకాశంలో ఎఱ్ఱగా కిల్లీ ఉమ్ముతూ సాగిపోతూన్నాడు సూర్యభగవాన్.

కాలుమడిచి గోడని ఆనుకుని గోళ్ళ లోని కుళ్ళని పైకి లాగుతున్నాడు ఉన్ని థన్. ప్రేమగా పిలిచేను! ఉన్నీ!

జడుస్తూ వచ్చాడు. ఇంకో: కప్ కాఫీ తెమ్మన్నాను. బ్రతిమాలుతున్న స్వరంలో. కలలో అసందర్భంగా కనిపించి, కరిగి పోయిన ఏదో తునకలాగ వెళ్ళిపోయాడు హోటల్ వెనక రౌరవంలోకి.

భగవంతంకోసం ఎంత కాలం యీ యాతన. యీ పరీక్షణ? ఎన్నిగంటలు? ఎన్నేళ్ళు?

'ఈ మనఃఫలకాన్ని, కాన్షస్‌నెస్‌ని పరిశుద్ధం చేసి....' అని అనుకుంటుంటే లోపలి లోపలి లోతుల్లోంచి నవ్వు ఉప్పె నగా వచ్చి, ఎడమచెయ్యి రిస్ట్‌మీద గట్టిగా గిల్లుకున్నాను. సైన్ అది. 'డ్రామాలుమాని, వేషాలు తీసేసి ఆలోచించు' అని వార్నింగ్ సైన్.


రౌరవంలోంచి మెఫిస్టోఫిలిస్ లాగ వస్తు న్నాడు. పొగలు కక్కుతున్న కాఫీ పట్టు కుని, దగ్గరగా వచ్చి, టేబుల్‌మీద కాఫీ కప్‌పెట్టి, బెదురుతూ, తిరిగిపోబోయే ఉన్ని థన్ కళ్ళల్లోకి చూస్తూ, కళ్ళతో బలవం తంగా ఆపి, "నువ్వు లేవు. నువ్వు ఉత్త మాయ. నీకు ఉనికిలేదు. హ్యూమ్ చది వేవా; లాక్ ఏమన్నాడో తెలుసా? కాంట్? కీర్క్‌గార్డ్? నువ్వు వున్నావని నే ననుకుంటూ, నీతో మాట్లాడుతున్నానని నువ్వు అనుకుంటుంటే, అలా అనుకుంటు న్నావని నేననుకుం—"

ఉన్నిథన్ లుంగీ దక్షిణపుగాలిలో ఎగిరే తెరచాపలాగ....'అయ్యో!'.

కుడికన్ను ఓరగాపెట్టి ముక్కు అంచు మీంచి చూస్తే, న్యూమోనియా ఇంటి ఎడమ చివర కిటికీ మూడో ఊచనించి గీతమొదలు పెట్టి రోడ్‌మీంచి కోసుకుంటూ వచ్చి








మేనేజర్ బట్టతలని రాసుకుంటూ యీ టేబిల్‌మీద ఉన్నిథన్ పెట్టి వెళ్ళిపోయిన కప్‌లో మెరిసే పొంగులో మిళితం అయి పోతుంది.

టేబుల్‌మీద కాఫీ. కాఫీ! ఇది కాఫీ కాదు. ఉత్తవేడిగా ఉన్న గోధుమరంగు.

పదమూడో నంబరు వచ్చి ఆగింది. ఆగి ఒక మార్కోవిచ్ ముఖాన్ని. యూలి సెస్‌లాగ వెడల్పుగా వున్న ముఖాన్ని, ఒక టెరిలిన్ కవచాన్ని, ఒక స్టెతస్కోప్‌ని, ఒక అజ్ఞాతంలో వున్న అర్జునుణ్ణి దింపింది. భగవంతం లేడు. అట్నుంచి ఏడో నంబర్లో వస్తాడా?

ఉన్ని మేనేజర్ చెవిలో చెప్తున్నాడేదో. మేనేజర్ వెనక్కి తిప్పేడు ముఖాన్ని— గాజుపెంకులు రుద్దినముఖం. బరువైన కళ్ళ రెప్పలకింద రెండు బలిసిన కుక్కలు— రోడ్‌మీద అడ్డంగా, బద్ధకంగా, ఆవులిస్తూ పడుకొన్న రెండు పోతుల్లాంటి కుక్కలు మెల్లగా గుఱ్ఱుమంటున్నాయి. కళ్ళమూస్తే పెద్ద గబ్బిలాల రెక్కలు. కుక్కల్ని నా వైపు ఉసిగొల్పేడు.

అదేక్షణం. ఇదే గొప్ప రివెలేషన్. చుట్టూ మెరుపులు విచ్చుకత్తుల్లా తళతళమని ఎవరో దూస్తూ ఉంటే, ఉరుములు రాక్షస రథాల్లా ఉరుకులు పెడ్తుంటే, దర్శనమిచ్చిన దయాళువు వరాలు కోరుకోమంటుంటే.... ప్రపంచపు అరిటిపండుని ఎవరో వొలిచి చేతులో పెట్టూఉంటే....

క్షణమాత్రపు రివెలేషన్. కుక్కల్ని గబ్బిలాల రెక్కలతో మూసేశాడు మేనేజర్.

ఇంక జాగుచేస్తే లాభంలేదు. మువ్వు. లేచి వెళ్లేను కౌంటర్ దగ్గరకి.

"ఇదిగో. ముందే యిచ్చేస్తున్నాను నాలుగుకప్పుల కాఫీకి డబ్బు. ఏం భయం లేదు. మెంటల్ హాస్పిటల్ కి ఫోన్ చెయ్యండి కావలిస్తే. ఎవరూ అక్కణ్ణుంచి తప్పిపోయి రాలేదు. అంతా భద్రంగాఉంది అక్కడ. ఉన్నిథన్ నా లాంగ్ లాస్ట్ ఫ్రెండ్. మీ కళ్ళల్లో పెంచుతున్నవి అఫ్పెషన్లా, దేష్మేషన్లా, దేకొషండ్లా!"

తిరిగి వచ్చేశాను టేబుల్ దగ్గరకి - జవాబెందుకు నాకూ?

నిటారుగా, నీటుగా నిలబడ్డ కొబ్బరిచెట్ల దారులో, తిక్కగా, సినికల్ గా, పంక్చుయేషన్ మార్కులన్నీ ఒకేచోట జలిమిలి అయిపోయినట్లు, ఎనిమిది వంకర్లతో పెరిగే యింట్రోవర్ట్ కొబ్బరిచెట్టులానిలబడున్నాడు ఉన్నిథన్ గోడ నానుకుని.

"సెమికోలన్, ఎక్స్క్లమేషన్ మార్కులూ విడదీసి, ఇక్కడకు వస్తావా ఉన్నీ." వచ్చాడు. "మూడోకప్ తీసుకురా, ప్లీజ్."

ఒక్కొక్కమార్కూ అలా నేలమీద జల్లుతూ వెళ్ళేడు లోపలికి హెమింగ్వే వాక్యంలాగ - నీట్ గా, క్రిస్కగా, ఓవర్ టోన్స్ ఏవీ లేకుండా.

భగవంతం వస్తుంటే ఏక్సిడెంటేదేనా అయి ఎముకలేవేనా విరిగి....?

పసితనపు నూనూగుకి, పెద్దతనపు గడుసుతనం, చలాకీకి మధ్య తటపటాయిస్తున్న నలుగురిస్టూడెంట్ల గేంగ్ వచ్చింది లోపలికి తుళ్ళుకుంటూ.

టేబుల్ చుట్టూ చదరంగా వుంచినకుర్చీ లనిరకరకాల కోణాల్లోకి తిప్పి, జారబడుతూ కాళ్ళు మెలికలుగా తిప్పుతూ, జావుతూ కూర్చున్నారు.

ఉన్నిథన్ మూడో కాఫీ తెచ్చాడు. కాఫీ: అది కాఫీకాదు. ఉత్త వేడిరంగు గోధుమ ఊహ.

....బెంజి గాడేంవిటి చెప్పేడురా ఇవాళ?

....సరస్వతిలో టోపీ కర్టిస్, ఎలిజబెత్ టేలర్....

సుజాత అలాగ పతివ్రతలాగ క్లాసులో కూర్చుంటుందిగాని దానికి ఇద్దరు లవర్సురా బాబూ....

....ఉత్త డుస్కీమాటలాడకోయ్....

భగవంతం రాడు గాబోలు. పది లెఖ్ఖపెట్టి లేచాను. పైకివెళ్తూ, యీపై మాటల దగ్గర ఆగి అన్నాను విషాద స్వరంలో: అన్నీ కలిపేయండి. ఒకదానికొకటి గొలుసు లాగ కలిపి ఆలోచించండి. అర్థమయిపోతుంది. ఆతరువాత అంతా సులభమే.

కౌంటర్ దగ్గరచేరి, "మూడే తాగేను. నాలుక్కిచ్చేను. అదే లోకన్యాయం. మిగతాది పర్గటోరియోలో మనమిద్దరం కలుసుకున్నపుడు యిద్దురుగాని. టైంలేదు. ఉన్నిథన్ కి కూడా చెప్పండి. బై. బై." అని పైకి వచ్చేశాను.


ఆకాశంలో నక్షత్రపుజల్లు. భగవంతం రాడు. అట్నుంచి ఏడోనంబర్లోనూ రాడు. ఇట్నుంచి పదమూడో నంబర్లోనూ రాడు. నా పిచ్చిగాని. □□□





# శ్రీశ్రీ పంచపదులు

## ప్రపంచ తంత్రం



మహావ్యూళ్లో కొంత మంది కాకా
రాయుళ్లున్నారు వాళ్ళు బాకా
బాగా పడతారు కాని అదంతా కా
వలిసింది సాధించుకొనేదాకా
ఆమీద ఇస్తారు ధోకా

## గురులఘువులు



మహా మహా
కవులు సహా
రా యెడారి దారుల్లో విహా
రాలు చేస్తున్నా రహా
తమ శిష్యుల్తో సహా

## ఉభయశ్రీ



"రెండు శ్రీలు ధరించి
రెండు పెగ్గు బిగించి
వరలు శబ్ద విరించి"
అనుచు మీ పెను దంచి
రుద్ర కవితా విపంచి